

# మనసున్న మనిషి

## అందే గోపాలకృష్ణమూర్తి

''సామానంతా సర్దేశానమ్మా, తమరు కూర్చోవచ్చు''—**అప్పుడే** కారు దిగి ఇద్దరు ఆఫీసర్లలాంటి వ్యక్తులు చేతులు కట్టుకొని, వినయంగా నడుస్తూండ, హుందాగా ప్లాట్‌ఫాం మీదకొచ్చిన ఉషా **దేవితో** ఏకకంఠంతో అన్నారు నలుగురు యూనిఫాం బంట్రోతులు, భయభక్తులు ప్రదర్శిస్తూ. అవేం విన్పించుకోనట్టు ఠీవిగా నడుచుకుంటూ, ముందు 'పైలట్'లా పరుగెత్తుకుంటూ దారితీస్తున్న మరో ఆఫీసర్లాంటి వ్యక్తిని **అనుసరించింది** ఉషా దేవి.

''తమరు కూర్చోండమ్మా, రైలు కదిలే టైమైపోయింది''—అందరికీతెల్సిన కొన్నాడు, చేతులు కట్టుకొన్న ఒక ఆఫీసర్లాంటి వ్యక్తి.

ఎటెన్షన్‌లో నిలబడ్డ యూనిఫాం బంట్రోతుల భయభక్తులూ, ఆమె ఆజ్ఞను శిరసావహించేటట్లుగా నిల్చున్న టెర్లిన్ సూట్ల ఆఫీసర్ల వినయ విధేయతలూ, ఇంచుమించు ఖాళీగా ఆమె కోసమే

ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడ్డట్టున్న ఫస్ట్ క్లాస్ కంపార్ట్మెంటూ, 'ప్లేన్' మిస్సయిన మూలంగా ఈ డర్టీట్రెన్‌కు రావాల్సొచ్చింది. ఖర్మ' అన్నట్టుగా ఆమె ముఖంలో కన్పిస్తూన్న విసుగుదలా - ఇవన్నీ, వయసులో చిన్నదిగా కన్పడ్తూన్నా - హోదాలో - ఆమె ఒక పెద్ద ఆఫీసరు భార్య అని ఇట్టే చెప్తున్నాయి. ఆమె మౌనంగా అలాగే నిల్చొన్నది. ప్రత్యేకించి ఎటువైపూ చూడడం లేదు. సీట్లకోసం హడావుడిగా అటూ ఇటూ పరుగెత్తుతున్న థర్డ్‌క్లాస్ జనం ఒక్క క్షణం ప్రత్యేకించి ఆమె వైపు చూసి 'అమ్మో హైక్లాసు అమ్మగారు' అన్నట్టు మొహంపెట్టి, ఆనక తమ స్థానాన్వేషణలో ముందుకు సాగిపోయారు. వీటినేం గమనించనట్టుగా, ఓసారి వాచీ చూసుకున్నది ఉషాదేవి. ముఖంలో ఏ భావాలూ వ్యక్తం చేయలేదు ఆమెచేతిలోని 'వేనిటీ బ్యాగ్'ను చూస్తూ, 'అదికూడా తమకు బరువేమో' నన్నట్టుగా అక్కడి బంట్రోతులూ, ఆఫీసర్లూ ముఖాలలో ఆందోళన వ్యక్తపరుస్తూ ఆమెవైపు చూశారు. ఏనోన్నేళ్ళ కఠోర తపస్సుఫలితంగా ఆకస్మికంగా ప్రత్యక్షమైన దేవతముందు నిలబడ్డ భక్తుల్లా ఆమె ఆజ్ఞకోసం ఎదురుచూడసాగారు.


ట్రైలువెళ్లే టైమైందన్న మైక్ఎనౌన్స్‌మెంట్ విని కంపార్ట్‌మెంట్‌లో అడుగుపెట్టింది ఉషాదేవి. ఒకసారి అందరివైపూ యధాలాపంగా చూసి, వాళ్ళువంగి-వంగిపెట్టిన ఎన్నో నమస్కారాలన్నింటికీ బదులుగా ఓ చిన్న చిరునవ్వు పడేసి, అలాగే నిలుచున్నది. గార్డు విజిలు విని గామోసు, ట్రైలు కదిలింది. ప్లాట్‌ఫాంమీది జనమంతా ఎవరెవరికో 'టాటాలు, బైబైలు' చెప్తూ, చేతులూపుతున్నారు. తనకు ఇంకా 'నమస్కారం' చేస్తూనే వున్న బంట్రోతులవైపూ, ఆఫీసర్లవైపూ సాదరంగా చూస్తూ, వాళ్ళు కనుమరుగైన వరకూ డోర్ దగ్గరే ఉంది, నెమ్మదిగా లోపలికొచ్చింది ఉషాదేవి. కంపార్ట్‌మెంట్ అంతా ఓసారి కలయజూసింది. ఒకవైపు కిటికీదగ్గర ముఖానికి పేపర్ అడ్డంపెట్టుకొని, మిగిలిన ప్రపంచంతో తనకేం సంబంధం లేనట్టు, సీరియస్‌గా చదివేస్తూ



కూర్చున్న ఓ వ్యక్తి, అతని కెదురుగాఉన్న పై బెర్త్‌మీద గాఢంగా నిద్రిస్తున్న తన లాంటి మరో కామె, ఆమెప్రక్కనే పడుకొనున్న రెండేళ్ళలోపు ఓ పాపా — తప్ప మరెవరూ కన్పించలేదు.

"ఉఫ్! విజయవాడనుండి సామర్లకోట వెధవట్రైన్లు - ఆరుగంటలపైన ప్రయాణం! హోప్‌లెస్. ఈ యిండియన్ రైల్వేస్ ఎప్పుడు బాగుపడ్తవో!" - తను బయలుదేరిన చోటికీ, చేరవలసిన గమ్యానికీ గల దూరాన్ని కాలంతో బేరీజు వేసి, టికెట్ రేట్లు పెంచినా, ప్రయాణీకుల మామూలు సౌకర్యాలజోలికి పోని రైల్వేశాఖను మనసులోనే ఈసడించుకుంటూ అక్కడేకూర్చున్నది ఉషాదేవి. 'పన్నులు పెంచుతారు, పెంచేముందు 'అవిచేస్తాం ఇవి చేస్తాం' అంటూ నానా రభసా చేస్తారు, అంతేగాని మధ్యతరగతి మనిషికి కావల్సిన కనీసపుటవసరాల సంగతి ఈ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోదూ? రేట్లతోపాటు వేగంపెంచి, మరిన్ని సౌకర్యాలు కలగజేసి, సామాన్య ప్రయాణీకుని విసుగుదలను తగ్గించాలన్న ఆలోచనే ఎందుకుండదీ సోకాల్డ్ - అధికార్లకి? ఈ టి. సి. లూ, టి. టి. సీ. లూ లంచాలు పారేయందే మామూలు మనిషికి స్లీపర్‌లో బెర్త్ లివ్వరే, ఈ అత్యాచారాన్ని ఏ రైల్వే యుగపురుషుడూ అరికట్టలేకపోవడానికి కారణం? ఈ లంచగొండితనాన్ని నిర్మూలించడానికి ప్రభుత్వం ఎన్ని స్పెషల్ బ్రాంచీలు పెడితే మాత్రం ఏం లాభం? ప్లాట్‌ఫాంమీద కనబడిన ప్రతి రెండోవాడికీ ప్రత్యక్షంగా తెలిసే ఈ నిజం ఈ క్రైం - బ్రేంచ్ స్పెషలాఫీసర్ల దృష్టికి ఎప్పుడూ రాకుండానే వుందా? రిజర్వేషన్‌కోసం గంటల తరబడి క్యూల్లో నిల్చొనే వాళ్ళకి బెర్తులుండవ్, ట్రావెల్ ఏజన్సీవాడికి ఐదురూపాయలు పారేస్తే ఢిల్లీ నుండిహౌరాదాకా అయిదు నిముషాల్లో రిజర్వేషన్. ఉఫ్, దిస్ కంట్రీ గోస్ టు డాగ్స్! ఈ విషయాల్నే అనందమూర్తితో అంటే, ఏంవిటో తేలిగ్గా కొట్టిపారేస్తాడు, 'ఈ సంస్కరణలు తేవడం నువ్వు చెప్పినంత తేలిక్కాదు ఉషా, ప్రతి మనిషిలోనూ మార్పు దానంతటదేరావాలి. ఒకడు దండించి తీసుకు రాలేడు. అక్కడికీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తూనే ఉంది; అంటూ నవ్వేస్తాడు అనందమూర్తి. అప్పుడు తనకి నిజంగానే వళ్ళు మండుతుంది. ప్రభుత్వం ప్రయత్నం చేస్తూనే ఉందిట! ఈ మాట సబ్-కలక్టరు హోదాలో ఉన్న ప్రభుత్వ ప్రతినిధి గనుక తను అనగలిగేడు గాని, మామూలు మనిషి అయింటే అంటాడా? మీలాంటి యంగ్-బ్లడ్; క్రీమ్ ఆఫ్ ది కంట్రి - ది సో - కాల్ ఐ. ఏ. యస్. ఆఫీసర్లంతా ఇలానే బాధ్యత నంతట్నీ ప్రజలమీద వేసేస్తూ, ఉపన్యాసాలిస్తే, మార్పులూ తేవచ్చు, సంస్కరణలూ చేయొచ్చు!' అని తను కోపంగా అన్నప్పుడు నిజంగానే ఉడుక్కుంటాడు అనందమూర్తి. 'ఎంత సబ్ కలెక్టరైనా. కలెక్టర్నయినా నేనూ చాలామందికి సబార్డినేట్‌నే ఉషా! పై అధికారి చెప్పినట్టు చేసితీరాలి! ఈ అధికారం, హోదా సాధారణ జనానికి కన్పించేటంత అందంగా ఉండవ్. ఎవరో ముక్కూ-మొహం తెలీని ఓ ప్రజానాయకుడో, ఓ మినిష్టరో, లేక ఓ ప్రముఖ సినిమాతారో ఊళ్లోకొస్తే, ఈ హోదాలూ, అధికారాలు ఆభరణాలుగాఉన్న కలెక్టర్లూ, ఎస్పీలూ చేతులు కట్టుకొని

బందోబస్తులకెళ్ళాలి! ఏ మారుమూల పల్లెటూళ్లోంచో, డబ్బు ఖర్చుపెట్టి ఎన్నికై! వాడితలా: పీడి తలా మార్చి, మత ంబులు చేసి మినిస్టరై. ఈమాత్రం చుట్ట ల్చుకుంటూ వచ్చే ముక్కూ మొహం తెలీని మోతబరి ఆసామీలకు, నవ్వూ! ఇలాగే ఎంతోమంది 'క్రీమ్' అనుకొన్న ఐయ్యేయస్‌లూ వంగి వంగి సలాములు చేస్తూ, గులాముల్లా మసలుకోవాలి!మ ందూ వెనుకా ఆలోచించకుండా, ప్రయోగాత్మకంగా, వాళ్ళు చేసే అర్థమైన శాసనాల్నీ ప్రజల మీద రుద్దాలి. అక్కడ నా సొంత తెలివితేటల్ని వుపయోగించడాన్కి వీల్లేదు. రాత్రీ పగలూ అవి లేకుండా; నిద్రాహారాలు మానుకొనైనా వెట్టిచాకిరీలు వాళ్ళందరికీ చెయ్యాలి! అప్పుడే నా ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించిన వాడిగా నన్ను లెక్కిస్తారు. నీకేం తెల్సు ఉషా ఈ ఆఫీసరు హోదా, పరువూ, దర్జా - ఇవన్నీ పదరు ఆఫీసర్లకు వ్యక్తిగతంగా లాభించవ్. ఘనంగా చెప్పుకొనేందుకు వాళ్ళ బంధుమిత్రులకూ, అనుభవించేందుకు వాళ్ళ భార్యామణులకూ మాత్రమే పనికొస్తయ్! ఎంత సబ్ - కలెక్టర్‌నైనా పంస్కరణలూ, మార్పులూ కేవలం నా ఒక్కడిచేత అయ్యేపని కాదు. ప్రభుత్వ ప్రతినిధిగా నా బాధ్యత నేను నిర్వర్తిస్తూనే ఉంటాను. ఆ సాధక బాధకాలు నాకు తెలుసు! నువ్వు కాదు, నా హోదాలో నాకంటె ఎక్కువ సుఖాలు నా భార్యగా నువ్వే అనుభవిస్తావ్! ముందు ముందు కలెక్టర్‌గారి భార్యగా ఎన్నో ప్రారంభోత్సవాలు చేస్తావ్, రిబ్బన్లు కత్తిరిస్తావ్! బహుమతులు పంచిపెడతావ్. పేరంటాలకూ, మీటింగులకూ అధ్యక్షత వహించి దండలేయించుకుంటావ్. ఆ వస్త్రాలతో, చుట్టుపక్కల అమ్మలక్కల పొగడ్తలనూ చూసి, నీ భర్త గొప్ప వీరు డనుకుంటావ్, అంతేనా? చెప్పు ఉషా.... భారతప్రభుత్వం దేశంలో ఉన్న 'క్రీమ్'




జాబితాలో నన్నూ జేర్చి, ఈ హోదా కల్పించింది. నీ దృష్టిలో నేను అప్రయోజకుణ్ణయితే చెప్పు. ఇప్పుడే రిజైన్‌చేసి, ఇరవయినాలుగ్గంటలూ నీ దగ్గరే ఉండిపోతా! నువ్వు ముందు. ఆ తర్వాతే నాకీ హోదా, పరువూను! ఇవన్నీ నీ కోసమే అసలు నీ కోసమే నేనీ ఐయ్యేయస్స్ కోసం కృషి చేసేను. చెప్పు ఉషా! ఏమంటావ్?' — అంటూ రెస్పాన్సిబిలిటి నంతట్నీ తనమీదకు నెట్టేస్తుంటాడు. అప్పుడు మౌనంగా అతని గుండెలమీద వాలిపోవడం మినహా తనేం చెయ్యగలదు? ఆ క్షణాన 'ఏ ఆదర్శమూలేదు, ఏ సంస్కరణా వద్దు. దేశం ప్రజలు ఏమైపోతేనాకేం నన్ను మాత్రం ఎప్పుడూ, ఇలాగే చల్లగా ఈ గుండెలమీద ఉండిపోనీయ్!' అనే స్వార్థంతో మనసు నిండిపోతుంటుంది! ఔను, అందరికీ ఏదోవిధమైన స్వార్థం ఉండబట్టే దేశం ముందుకెళ్ళటంలేదు. ఎక్కడ చూసినా సమ్మెలూ, హత్యలూ, దోపిడీలూ, కొట్లాటలూ, చావులూ, మోసాలూ, శిక్షలూ—భగవాన్, పేపరు విప్పితే చాలు — దేశంలోని దరిద్రం, న్యూసెన్సూ తప్ప వేరే న్యూసేఉండదు" ఏవేవో ఆలోచనలలో మునిగిపోయిన ఉషాదేవి, ఎదురుగా కూర్చుని పేపర్లో తలదూర్చి, తదేకంగా చదివేస్తున్న ఇంకొకటి వ్యక్తిని చూసి అనుకోకుండా నవ్వుకొన్నది.

"హూ ఈజ్ దిస్ జంటిల్‌మన్! దేశంలో రోజురోజుకీ కొత్తరంగులు పూసుకొంటున్న చ కబారు రాజకీయాలూ, పెరిగిపోతున్న దరిద్రమూ ఈయనకి అంత ఇంట్రెస్టింగ్‌గా ఉన్నవా? ట్రైన్ కదిలినప్పటినుంచీ ప్రక్కకైనా చూసే తీరుబాటు లేనంత దీక్షగా చదివేసేందుకేముందా పేపర్లో? చవకబారు సినిమా ఎడ్వర్‌టైజ్‌మెంట్లు, ముందుగానే రికమెండేషన్ కేండిడేట్లను పిక్స్ చేసుకుని, నిరుద్యోగుల్ని మభ్యపెట్టేందుకు 'ఫార్మల్'గా పేజీలకు పేజీలు వేసే ఖాళీ ఉద్యోగాల వివరాలూ, ఇవి తప్ప వేరే ఏముంటాయ్? మనిషి చూస్తే 'బిలో-తర్టీ'లా ఉన్నాడు, బహుశ 'మేట్రిమోనియల్ కాలమ్స్' కంఠతా పట్టేస్తున్నాడేమో!" అనవసరమైన తన ఊహాగానానికి తనే నవ్వుకున్నది ఉషాదేవి, ఎంత అనవసర మన్పించినా, న్యూస్ పేపర్ విషయంలో మరీ అంతటి శ్రద్ధా

భక్తులు చూపిస్తున్న ఎదుటి వ్యక్తి లూకు చిత్రమైన ప్రవర్తన ఆమె మనసు అదే పనిగా ఆలోచనలను రేకెత్తించిం

"తమాషాగా ఉన్నదే వ్యవహారం! అంత ఇంట్రెస్టింగ్ న్యూసేమైఉం ంది? చెప్మా, లేకపోతే, ఏ లాటరీ త్రాలో నైనా తన నెంబరు కనబడితే కొం వ్యభారి పోయి అలా ఉండిపోయాడా? ంతకు మించిన షాకింగ్ న్యూసేమై ఉం ంది? ఎనీహౌ, ఇంకో అయిదు నిమిషాల్లో అతనా అవస్థనుండి తేరుకోకపోతే. పేపర్ అడిగి, ఈ 'పేపర్ పురుగు' ఎవరో ఓసారి చూడాలి!" అనుకొన్నది ఉషాదేవి; చదువుకునే రోజుల్లోని నస్తత్వంతో.



రైలు వేగం హెచ్చింది. వాచైపు ఓసారి చూసుకొని తలెత్తిన ఉ దేవి ఉలిక్కిపడింది! గుండెలు ఝల్లుమన యీ! పెద్ద షాక్ తగిలినట్టుగా చలించిపో ంది. పేపరు మడిచి, ప్రక్కన బెట్టి, టకు చూస్తున్న అతనివైపు కళ్ళార్పకుండా సి స్తూ అలానే స్థంభించి పోయింది.

"....గో....పా,...ల్;" మనసు గట్టిగా పిల్చింది. కంఠం దాటి బైటికి లేక పోయిందా పిలుపు. ఆ కంపనకు ఆమె పెదాలు బరువుగా వణికినయ్! ఆమె ఎక్కడున్నదో; అది వాస్తవమో, మో తేల్చుకోలేని అసహాయదశలో చాలా సేపు ఉండిపోయింది.

ఒక్కకుదుపుతో రైలాగింది. నెమ ిగా తేరుకొన్నది ఉషాదేవి. 'ఔను !... ఇది యదార్థమే! అతను....గోపాలె!.... ను.. ఉ షే!....'

'గో.,..పా....ల్ !' అనుకో ండా ఆమె పెదాలు కదిలినయ్ మనసు ని 'తహతహ'ను అణచిపెట్టుకుంటూ అతని వైపు చూసిందామె. ఆమె మనసు ంపు విన్పించింది గామోసు - పరీక్షగా ఓ క్షణ కాలం ఆమె కళ్ళలోకి చూసి, బరువుగా కళ్ళు దింపుకొని, మెల్లగా తల పక్కకు తిప్పుకొని కిటికీలోంచి బైటకు చూస్తూ కూర్చుండిపోయా డతను. ముభావంగా, గంభీరంగా ఉండిపోయిన అతని ప్రవర్తనకు ఆశ్చర్యపోయింది ఉషాదేవి బహుశ 'గుర్తుపట్ట లెదేమో నని సంజాయిషీ చెప్ప బోయింది మనసు. 'అసంభవం!' నొక్కి పలికింది అదే మనసు!


మరోసారి తనవైపు అతను పరీక్షగా చూడడం గమనించింది ఉషాదేవి. ఈసారైనా కనీసం చిరునవ్వుతో పలకరిస్తాడేమోనని ఉత్సాహంగా అతని వైపు చూసింది. ముఖంలో ఏ భావాలూ వ్యక్తం చేయకుండా తలదించుకున్నాడతను అభిమానం దెబ్బతిన్నట్టు పీలయ్యింది ఉషాదేవి. 'హుం!' హృదయంబాధగా, కోపంగా మూలిగింది. 'కాలంతోబాటు మనుషుల మనసులెలా మారిపోతయ్!' అహం అడ్డొచ్చి, బాధను ప్రక్కకు నెట్టి,కోపాన్ని ఉధృతం గావించింది. నాలుగేళ్ళక్రితం తనంటే పడిచచ్చిపోయిన గోపాలేనా ఇప్పుడిలా ప్రవర్తిస్తుంటా? తన దర్శనంకోసం పడిగాపులు పడి, తన చిరునవ్వు కోసం పరితపించిపోయి, నిద్రాహారాలు మాని 'సర్వస్వం తనే' అనుకొని, తన ఆరాధనలోనే చిక్కి శల్యమైపోయినా ఆ గోపాలేనా - ఎన్నో సంవత్సరాల తర్వాత అనుకోకుండా కనబడిన తననిలా నిర్లక్ష్యం చేస్తుంటా? 'నువ్వు లేనిదే క్షణం బ్రతకలేను! నన్ను విడిచి నువ్వెళ్ళి పోయిన మరుక్షణం నేనూ వెళ్ళిపోతాను-ఈ లోకం విడిచి! ఔను ఉషా! నువ్వులేని క్షణాన్ని ఊహించుకోలేను! నా సర్వస్వం నువ్వే, నువ్వే ఉషా, నువ్వే!' అంటూ వాపోయిన ఆ గోపాల్‌కీ, ఇప్పుడు తను చూస్తున్న అదే గోపాల్‌కీ ఎంత తేడా! మనుషులకి మనసులుంటయ్. మనసులు అనుభూతుల పాలవుతయ్. స్నేహతీవ్రతని బట్టి కొందరికి అవి మధురానుభూతులుగా కలకాలం మనసుల్లో నిల్చిపోతయ్! వాటిని నెమరు వేసుకొంటూ ఎంతటి కష్టాన్నయినా అవలీలగా సహించవచ్చు. ఎంతటి నరకాన్నయినా అనుభవించేయవచ్చు. ఆత్మీయతతో కూడుకొన్న గోపాల్ స్నేహంలోని అనురాగపు జల్లును తను చవిచూసింది. ఆ పవిత్రమైన స్నేహబంధాన్ని బంగారు కలగా, ఎప్పటికీ చెదరిపోనట్టుగా గుండెల్లో ముద్రించుకొని పదిలపర్చుకొన్నది. యాదృచ్ఛికంగా తారసపడిన అతన్ని చూసేసరికి తనహృదయం స్పందించింది. అతని బాగోగులూ, ఈ నాలుగేళ్ళ జీవితంలోని మార్పులూ, మంచి చెడ్డలూ, అతనుసాధించిన విజయాలు, అతని ద్వారానే వినాలన్న సహజమైన కోరిక తనలో ఎక్కడలేని ఆరాటాన్నీ కల్గించింది. అందుకే ఆశగా, ఉత్సాహంతో అతని పలకరింపుకు ఎదురు చూసింది. తనను గుర్తుపట్టనట్టు ముఖం ప్రక్కకు త్రిప్పుకొన్న ఇతనికి నిజంగా మనసుందా? అతనిని చూసినప్పుడు తనలో కల్గిన ఆరాటంతో కనీసం సగమైనా అతని హృదయానికి కలగలేదా? ఉహ్ పైగా సెంటిమెంట్ల విషయంమీద గంటలతరబడి కబుర్లు చెప్తుండేవాడు! అతని ఉద్దేశ్య ప్రకారం మగవాడికి తెల్సినంతగా స్నేహపు విలువ ఆడదానికి తెలీదట! ఇదే గామోసు ఆ'విలువ'కి అర్థం?" ఉషాదేవి మనసు పరిపరివిధాల పోయింది. ఆ క్షణాన 'మగవాడు' అనే పదంమీద విపరీతమైన అసహ్యం, ఏహ్యభావం పెరిగిపోయినయ్.

'ఛట్! వై షుడ్ ఐ కేర్?' ఉన్నట్టుండి మనిషిలోని అహం బలం పుంజుకొన్నది. 'అసలిటువంటి వ్యక్తిని గురించి ఆలోచిస్తూ, టైము వృధా చేయడం ఫూలిష్‌నెస్!' విసురుగా 'బ్యాగ్' తీసి 'రీడర్స్ డైజెస్ట్' బైటకు లాగి, పేజీలు తిరగవేయసాగింది ఉషాదేవి.

రైలు శరవేగంతో ముందుకు సాగిపోతుంది. ఎంత వద్దనుకొన్నా ఆమె

మనసు అతన్ని గురించి అదేపనిగా ఆలోచించసాగింది. అక్కడినుంచి లేచి మరో సీటుకి మారిపోవాలనుకుంది. కానీ ఏదో అతీతమైన శక్తి ఆమెను ఆ చోటు నుంచి కదలకుండా కట్టివేసింది. కొంత సేపయ్యాక మనసులో రగుల్కొన్న అహం మెల్లగా చల్లారసాగింది. ఈసారి సానుభూతితో అతని పరిస్థితిని ఊహించ సాగింది ఉషాదేవి. 'ఏం చేస్తున్నా డిప్పుడు? ఆనందమూర్తితో తన వివాహము జరగడం మూలంగా ఎంతయిన డిసప్పాయింట్‌మెంట్ కారణంగా పాతి కేళ్ళ జీవితంతోనే విసిగెత్తిపోయానని కుమిలిపోయే ఇతను మామూలు మనిషి కాగలిగేడా? వాస్తవంతో రాజీపడి జీవితాన్ని సుఖమయం చేసుకోమన్న ఒకనాటి తన అభ్యర్థనను మన్నించి, స్థిరపడి గలిగేడా? ఇవన్నీ క్రమంగా జరిగి అతని జీవితం సుఖమయమై వుంటే అంతకన్నా కదే చాలు! తనను ఉపేక్షించినట్టు నటించడం ద్వారా తననవమానించినట్టూ అతను భావిస్తే, అటువంటి విజయాలు అతనికే ఎన్నో చేకూరాలని తనెప్పుడూ కోరుకుంటుంది. తన మనసు గాయపడ్డా, అతనికేదో విధమైన సంతృప్తి కలిగితే అంతకదే పదివేలు! అసలు ఎందుకింత క్రూరమైపోయిందతని అమృత హృదయం? తన ఊహాసుందరివనీ, యథార్థంలో అసంభవమైనా ఊహాలోకంలో తనతో జీవించమ్మని ఏమేమో కవితలూ కావ్యాలూ వ్రాసేవాడే-అతనిలోనేనా ఇంతటి విపరీతమైన మార్పు? ఉష్, అతని పిచ్చిరాతలు తన మస్తిష్కంలో ఈనాటికీ అలానే ఉండిపోయాయి....' శూన్యంలోకి చూస్తూ ఆలోచిస్తున్న ఉషాదేవికి అతని డైరీలోని కొన్ని రాతలు గుర్తుకొచ్చినయ్....

'కలలో, ఇలలో, కల్పనలో,
వెన్నెలలో, చీకటిలో;
యదార్థంలో, రోజుకి దేవుడిచ్చి




ఇరువై నాలుగు గంటలకీ—
మర్నాటి తాలూకు మరోగంట
కలుపుకొని—
నిన్ను గురించే ఆలోచిస్తుంటా—
నీ ఆరాధనలోనే గడుపుతుంటా—
అందుచేతనే—
నా జీవితచక్ర మెప్పుడూ—
రోజుకో గంట లేటుగా—
పయనిస్తుంటుంది!'.

—ఇదే గ్రామోసు, రోజుకి ఇరవై అయిదు గంటలు తనని ఆరాధించడమంటే! పైగా!

'గుర్తుంచుకో నేస్తం, గుర్తుంచుకో!
నిన్నారాధించే అభాగ్యునిగా కాకపోయినా,
పూజించే పుష్పంలా కాకపోయినా,
ఎలాగోలాగ,
గుర్తుంచుకో నేస్తం, గుర్తుంచుకో!
భయంతో, భక్తితో,
ప్రేమతో, నమ్రతతో,
ఊహలో, నీకు సమర్పించుకొన్న
గులాబిలా కాదు;
దాని ముల్లులానూ కాదు,
దానికి సృష్టినిచ్చిన—
గులాబి అంటు నిల్చొన్న చోట,
ప్రోగైన కోటాను కోట్ల
ఇసుక రేణువుల్లో—
ఒకటిగా—
కనీసం ఊహాలోనైనా—
గుర్తుంచుకో నేస్తం గుర్తుంచుకో!
ప్లీజ్, ఫర్గెట్ మీ నాట్!'

—ఇదీ గుర్తుంచుకోవడమంటే! ఇంకా-రక్తకణాలతో తన చిరునవ్వుకు వెల కట్టేవాడు—

'నీ చిరునవ్వు ఖరీదు
మిలియన్ డాలర్లయితే—
నేను కొనలేను నేస్తం!
దాని ఖరీదు
మిలియన్-బిలియన్ల
రక్తకణాలైతే—
శిరలనూ, ధమనులనూ పెనవైచి
గుండెను పిండి,
రక్తాన్ని ప్రోగుచేసి,
వేరు చేసి, లెక్కగట్టి,
నీకు జమ కట్టి,
నీ చిరునవ్వుకు వెలకడతా!
అప్పటికీ,
నా ఆరాధనకు విలువ లేదంటే—

చెప్పు నే స్తం!—
గుండెల్లో మేకు కొట్టుకొని,
చిప్పిల్లిన ర క్తబిందువుల్తో—
నీ రూపు హృదయ ఫలకం మీద
చిత్రించు ని,
గాలిలో, నీటిలో, మట్టిలో—
నిప్పులో, నింగిలో -
కలసిపోతా!

ఊహలోకూడా. శాశ్వ
తంగా—
నీ నుండి—
దూరమై పోతా!'

—ఇదీ, ఈ మగ మహా ా లు సెంటిమెంట్లకిచ్చే అపూర్వమైన వి వ! చాలు గోపాల్, ఈ అనుభవం ( ు! మగ-మనసును అర్థం చేసుకొనే ( కా శాన్ని కల్పించిన నీకు నిజంగా ఋ డి ఉన్నాను!....'' ఉషాదేవి కను కొల ల్లో నీటి బిందువులు నిల్చినయ్. హృ య మంతా బరువెక్కి పోయింది. ళ్ళు మూసుకొని అలానే కూర్చుండిపోయ ది. రైలు ఎన్నిచోట్ల ఆగిందో, ఎన్ని స్టే న్లు దాటిందో, చుట్టూ ఏమి జరుగుత దో ఏ(ఏ గమనించే స్థితిలో లేదు ఉషా వి.

ఉన్నట్టుండి అప్రయత్నంగా ఒ: ారి అతని వైపు చూసింది ఉషాదేవి. ఎద ుగా బెర్తు మీదున్న ఆమెతో అతను మా ్డు తున్నాడు—

"చూడు శారదా, వచ్చేదే గో వరి స్టేషన్. నే దిగిపోతా. మళ్ళీ ఓ వారం గా వై జాగొస్తానని నాన్నకి చెప్పు....''

చటుక్కున ఆమె వైపు చూసింది షా దేవి. నిద్రమత్తును దూరం చేసుకో ( య త్నిస్తున్నట్టున్న చక్రాల్లాంటి, విశా ున కాంతిని నింపుకొన్న కళ్ళతో. మే మి బంగారాన్ని మించిన ముఖవర్చస తో ఎంతో నిండుగా, హుందాగా కన్పి ిం దామె. ప్రక్కన ఇంకా అలానే ద్ర పోతున్న పాపను ప్రేమతో నిమురుతూ 'అలాగే' అని ముక్తసరిగా జవాబిచ్చింది.

'అనుమానం లేదు. ఈమె-ఈ శారద గోపాల్ భార్య, ప్రక్కన వాళ్ళ పాప. ఉహ్,.... తన పాపను చూపించి, తన భార్యను పరిచయం చేసి నాలుగు కబుర్లు చెబితే తనెంత సంతోషించి వుండేది! నిజా నికి రూపంలోనూ, అందంలోనూ తన కంటే ఒక మెట్టు ఉన్నంత గానే ఉన్నదామె, అందు చేతనే గామోసు ఇతని కంత గర్వమూ, తన మీద ఏదో సాధించగలిగా నే సంతృప్తీ! అంతే గాని ఆ విషయాలు తనకు తెలియజే స్తే అందరికంటె ఎక్కు వగా ఆనందించేది తనేనన్న సంగతి అతని కెందు తట్టలేదు!

విపరీతంగా చప్పుడు చేస్తూ రైలుగోదా వరి బ్రిడ్జి మీద నుంచి దూసుకుపోసాగింది. స్థిరంగా, నింపలంగా, ఉన్నట్టు, దూరానికి కనబడుతూనే, కల్లోలాలనూ, సుడిగుండా లనూ కప్పిపుచ్చుతూ, నిదానంగా, నిర్మ లంగా ప్రవహిస్తున్నది గోదావరి, పైకి గంభీరంగా ఉన్నట్టు కనబడినా, తన మనసు కూడా అలాగే అలజడితోనూ, ఆందోళనతోనూ నిండిపోయి అల్లకల్లోలమై పోయింది. చిరాకూ, ఏవగింపూ, కసి ఆమె మనసు నిండా పేరుకుపోయినయ్.''

గోపాల్, పవిత్రమైన స్నేహపు విలువ తెలుసుండి కూడా, ఒకనాడు 'నా సర్వస్వం ఉషే'నని కుమిలి పోయిన నువ్వు మానసి కంగా నన్నిలా చిత్రవధపాలు చేసినందుకు నేనే కాదు, ఎవ్వరూ నిన్ను క్షమించరు! నీ జీవితం నీది, నా జీవితం నాది! ఒకనాటి జ్ఞాపకాల పునాదులు మాత్రమే నా హృద యంలో పాతుకు పోయున్నయ్. అందుకే నాకీ బాధ! అవే జ్ఞాపకాలు నిన్ను కదలించ లేకపోయాయ్. ఉహ్ నన్ను చూసి నువ్వు ఈర్ష్య చెందుతున్నావో, ఏవో తెలీదు గాని, నీ ఈ కిరాత ప్రదర్శనకు ఎప్పుడో ఒకనాడు పశ్చాత్తాప పడతావ్!....''

మరో కొన్ని నిముషాల్లో అతను వెళ్ళి పోతాడనే బాధా, అప్పుడు కూడా తనను లెక్కచేయకుండా ముఖం ప్రక్కకు త్రిప్పేసుకొంటాడనే నమ్మకం అన్నీ కలిసి, ఆమెలో కోపాన్ని రెచ్చగొట్టి, అతన్ని శపించేట్టు చేసినయ్. 'ఒకవేళ దిగేటప్పుడు పొరపాటున పలకరి స్తే పురు గుని చూసినట్టు చూడాలి.' నిశ్చయించు కొన్నది ఉషాదేవి తాలూకు ఆడమనసు.

ఒక్క కుదుపుతో రైలాగింది.ఎయిర్ బ్యాగ్ భుజాన తగిలించుకొని లేచాడు గోపాల్. ఆ ప్రక్కనే చూడకూడదను కొని / సిగా ముఖాన్ని మరో వైపుకు తిప్పుకొన్న ఉషాదేవి 'ఉషా!' అన్న ప్రేమతో నిండిపోయిన గోపాల్ కంఠం విని అదిరిపడి విసురుగా అటు చూసింది.

—ఆ పిలుపు తనకోసం కాదు!

"ఉషా లేమ్మా, మనూరొచ్చేసింది, లే....''-నిద్రపోతూనే మారాం చేస్తున్న పాపను భుజంమీదకు తీసుకుంటూ, ఆ చిన్నారి పాపనుద్దేశించి అతను పిల్చిన పిలుపది!

ప్రపంచమంతా తలక్రిందులైనట్టూ, పిడుగులు పడి భూమి బ్రద్దలై పోయినట్టూ, చుట్టూ చీకటి తప్ప మరేంలేనట్టూ అన్పిం చింది ఉషాదేవికి, ఆ అవస్థనుండి తేరు కొని; వాస్తవాన్ని చూసి, అర్థం చేసుకో గల క్షణాలు వచ్చేసరికి, భుజాన్ని కరిచి పెట్టుకొని నిద్రపోతున్న 'ఉష'ను ఆప్యా యంగా నిమురుతూ, కదలిపోతున్న రైల్లోని శారద వైపు చూస్తూ చేయి ఊపు తున్న గోపాల్ ప్లాట్ఫాంమీద అస్పష్టంగా కన్పించాడు. ఆ క్షణాన, మనసులోని అన్ని భావాలూ ఏకమై, అశ్రుబిందువులుగా మారిపోయి, ఆమె చెక్కిళ్ళ మీదనుండి స్రవించసాగినయి!

"ఎంత క్రూరంగా ఆలోచించేను.

ఏంత ఘోరంగా అంచనావేసేను! ఎందుకు నన్నిలా నీ మౌనంతోనే చిత్రవధ చేసేవ్ గోపాల్! ఉషే నా సర్వస్వం అన్న ఒకనాటి నీ మాటల్లోని అర్థాన్ని నీ వర్తనంతోనే నేను గ్రహించేట్టు చేసేవ్! గోపాల్ ఈ మూడునాళ్లగ్గీ నేనే నిన్ను మర్చిపోయేను. కృత్రిమమైన అర్భాటాల ధ్యా 'హోదా' లకు ప్రజలు చేసే సనాళాల మధ్య పడిపోయి, యాంత్రికంగా జీవితం గడిపేస్తూ, నిన్ను గురించి ఒక్కరోజైనా ఆలోచించలేదు గోపాల్! నీ మౌనాన్ని, ముభావంగా ఉన్న నీ ప్రవర్తనని ఎంత పొరబాటుగా ఊహించేసు! నా స్నేహానికీ, ప్రేమకీ నువ్విచ్చిన విలువ అపురూపమనీ, అమూల్యమనీ తెలియజేసి నా కళ్లు తెరిపించేవ్. అడ్డొచ్చిన అహం మూలంగా, సరిదిద్దుకోలేకపోయిన అవివేకం మూలంగా నేనే నీపట్ల అన్యాయంగా ప్రవర్తించేను. నన్నుక్షమించు గోపాల్'' ....మనసులోనే కుమిలిపోయింది ఉషాదేవి. ఉన్నట్టుండి, కళ్లొత్తుకుని, ఏదో జ్ఞాపకమొచ్చినదాన్లా, ఎదుటి బెర్తువైపు చూసింది.

"ఎంతదాకా వెళ్తున్నారు?" అక్కడే కూర్చుంటూ అడిగింది, ఇందాకటి శారద, ఆమె పలకరింపు ఏదో తెలియని ఆనందాన్ని కల్గించింది ఉషాదేవికి.

''సామర్లకోట వరకూ....మరి మీరు?'' సంభాషణను పొడిగిస్తూ, జవాబిచ్చింది ఉషాదేవి. ఆ అడిగే తీరులో ఆమెతో ఏదేదో మాట్లాడాలన్న కోరిక స్పష్టంగా ధ్వనించింది. ''వైజాగ్'' జవాబిచ్చింది శారద.

"మరి ఇక్కడదిగిపోయారే మీ వారు''

''మా వారా ?'' విస్తుబోతూ కనుబొమ్మలు చిట్లించింది శారద.

'మీ పాపా, మీవారూ ఇందాకటి స్టేషనులో దిగిపోయారుగా!'' ఆత్రమూ, ఆశ్చర్యాన్నీ అణుచుకొంటూనే అంది.

''చంపేసేరు, అతను నాకు అన్నయ్యవుతాడు, పెదనాన్నగారబ్బాయి !— నిజానికి, అంతకంటె ఎక్కువైన స్నేహితుడు!''

''ఆ పాప?'! ఆమె మాటలకడ్డొస్తూ వెంటనే అడిగింది ఉషాదేవి.

''ఆ పాపా?....'' మళ్ళీ ప్రశ్నవేసి, ఒక్కక్షణం మౌనం వహించింది శారద.

''అరె, అలాగైపోయారేం చెప్పండి'' కంగారుగా అడిగింది ఉషాదేవి.

''ఆ పాప .... అతని సర్వస్వమూను! ఆ పాపను విడిచి క్షణం కూడా ఉండలేడు!'' బొంగురు పోయిందామె కంఠం.



''మీకు బాధ కల్గించే విషయమేదైనా మాట్లాడేనా?'' ప్లీజ్ ఎక్స్ క్యూజ్‌మీ....'' — మనసులో చెలరేగుతున్న ఆందోళనను ఎంతో ప్రయత్నం మీద అణిచిపెట్టుకొంటూ, వినయంగా అడిగింది ఉషాదేవి.

''మీకూ నాకూ మాటలొకటే బాధను కల్గించవచ్చు. కాని, అతనికి జీవితమంతా, బాధ, బరువూ, నిరాశా, నిస్పృహే! జీవితాన్ని చేతులారా పాడుచేసుకొని, ఉజ్జ్వలమైన భవిష్యత్తును నరకం చేసుకొనే వ్యక్తులు కొందరుంటారు. అటువంటి వాళ్ళలో నాకు తారసపడ్డ మొట్టమొదటి వ్యక్తి....ఇతనే!'' ఎటో చూస్తూ అన్నది శారద.

''మీ మాటలు నాకు అర్థంమవడంలేదు. కంగారుగా ఆమెవైపు చూసింది.

''అతన్ని గురించిన మాటలేకాదు, అతనే ఎవరికీ అర్థంకాడు. అలా అర్థం చేసుకోవాలనే ప్రయత్నంలోనే .... అతని భార్య .... ఓహ్ అయామ్‌సారీ, ఏదేదో మాట్లాడేస్తున్నాను, లెట్స్‌చేంజ్‌ది — టాపిక్, అన్నట్టు ఇంతకీ మీరెవరో, మీ వారేం చేస్తుంటారో చెప్పనేలేదు....'' సంభాషణను మరో వైపుకి మళ్ళించే ప్రయత్నం చేసింది శారద.

''చూడండి, మీపేరు శారద కదూ. ఇందాక ఆయన పిలుస్తుంటే విన్నాను. నన్నో మంచి స్నేహితురాలిలా భావించి, మీ మనసులోని బాధలో నన్నూ పాలు పంచుకోనియండి.... ప్లీజ్ ....శారదా !'' అర్థిస్తున్న ధోరణిలో మాట్లాడిన ఉషాదేవి వైపు చిత్రంగా చూసింది శారద. ఆమె మాటల్లో ఏదోబాధ, ఆవేదనా వ్యక్తమౌతున్నట్టనిపించింది. ఆమె కళ్ళల్లోకి పరీక్షగా చూసిన శారద 'ప్లీజ్!' అని మళ్లీ వ్యక్తంచేసిన ఆమె కోరికనుత్రోసిపుచ్చలేక పోయింది.

ఏదో స్టేషన్‌లో ఆగిన రైలు మళ్ళీ బయల్దేరింది, ఉషాదేవి కళ్ళల్లోకి చూస్తూ కొన్ని నిముషాలు మౌనం వహించింది శారద.

''అతని పేరు గోపాల్....'' అంటూ ప్రారంభించింది.

'నాకు తెలుసు!' మనసులోనే అనుకొన్నది ఉషాదేవి.

''అన్నయ్యగా అతన్నిగౌరవించేకంటె ఎక్కువగా స్నేహితునిగానే అతన్ని అభిమానిస్తాను. బంధుత్వానికంటె స్నేహానికే ఎక్కువ విలువిస్తాడు గోపాల్ కూడా. అందుకే మామధ్య ఏ అరమరికలూఉండవ్ కష్టసుఖాల్నీ, జీవితంలో ఎదురయ్యే సమస్యల్నీ; అన్నిటినీ ముఖాముఖీ చర్చించుకొని, పరిష్కార మార్గాలు ఆలోచించుకొంటూ ఉండే చనువుంది మా మధ్యన! అందుకే అతని విషయంలో అందరికంటె ఎక్కువగా నేనే బాధపడుతుంటాను....'' ఒక నిట్టూర్పు విడచి, కాస్సేపాగింది శారద.

''సుమారు నాల్గేళ్ళక్రితం ....ఎమ్మెస్సీ చదువుకొనే రోజుల్లో అన్నయ్య చాలా పాప్యులర్ ఫిగర్. ఎలక్షన్లలో, ఎక్స్‌ట్రా కెరిక్యులర్ ఏక్టివిటీస్‌లో, ఒకటేమిటి, అన్నిటిలోనూ అతనిది అందె వేసిన

చెయ్యే! 'వెయ్యిగుళ్ళ పూజారి' అంటూ జోక్ చేస్తుండే వాళ్ళంతా! అంతటి హుషారైన గోపాల్ ఈనాడిలా డల్ అయిపోతాడనీ, జీవితంలో అన్నీ కోల్పోయి ఇలా ఢీలాపడిపోతాడనీ ఎవరూ ఊహించే వుండరు. ఎప్పుడూ నవ్వుతూ, తుళ్లుతూ ఆనందంగా ఉండే వాళ్ళలోనే సడెన్‌గా మార్పు వస్తుందంటారు. అలాటి విపరీతమైన మార్పే అతనిలో కూడా వచ్చి కూర్చుంది. ఆ మార్పుకు కారణం - తన జీవితానికంటె ఎక్కువగా అతను పిచ్చిగా ప్రేమించిన ఒక అమ్మాయి. ఆవిడ పేరు'' గుండె ఝల్లుమన్నది ఉషాదేవికి!



"ఉష!" అంటూ ఉషాదేవి ముఖంలో మారిపోతున్న రంగుల్ని చూస్తూ కొన్ని క్షణాలు అలాగే ఉండిపోయింది శారద. ఆమె మనసులో భావాల్ని ఊహించలేక, ఆ ప్రయత్నం నుండి విరమించుకొని, మళ్ళీ ప్రారంభించింది, "మేరేజెస్ ఆర్ మేడ్ ఇన్ హెవెన్" అన్నట్టు అతను మనసారా ప్రేమించిన ఆ ఉష వివాహం వేరొకరితో జరిగిపోయింది. ఆమె భవిష్యత్తుకు పెద్దలు వేసిన బంగారుబాట మీద ముల్లులా తాను అడ్డురాకూడదనే పిరికి వేదాంతంతో ఆసమయాన అతను మౌనం వహించి, బాధనంతటినీ మ్రింగివేసే ప్రయత్నం చేశాడు. కాని హృదయంలో ముద్రించుకొన్న ఆమె రూపును చెరుపుకోలేకపోయాడు, పరిస్థితుల ప్రాబల్యంవల్ల - అనేకంటె ఇతని పిరికి వేదాంతంవల్ల — వాస్తవంలో ఇతనికి దూరమైపోయిన ఆ ఉష ఇతని ఊహాసుందరిగా అలానే నిల్చిపోయింది. దానితో అతని జీవితపంథాయే మారిపోయింది. సెంటిమెంట్లను పట్టుకుని వ్రేళ్ళాడుతూ జీవితాన్ని దుర్భరం చేసుకోవడం అవివేకమన్న సంగతి తెలిసుండి కూడా రియాలిటీని రీలైజ్ చేయలేకపోయాడు. గోపాల్ ఆ తర్వాత వివాహం పట్ల విముఖత చూపేవాడు. కాని, సుమారు సంవత్సతరంన్నర తర్వాత ఇంట్లో వ్యక్తుల పట్టుదలమీద అతని వివాహం బలవంతంగా జరిగిపోయింది. అదృష్టవంతురాలని అందరిచేతా అన్పించుకొన్న ఆ అమ్మాయి పేరు సుజాత!

చదువుకొన్నదీ అందమైనదీ, గొప్పింటి ఆడబడుచును సుజాత. చిన్నప్పుడు నాతో కలసి చదువుకొన్న దవడంవల్ల అందరి కంటె నాకు మరీ సన్నిహితురాలై పోయింది, అన్నయ్య మనసును మొదటి రోజునే తెల్సుకొన్న ఆమె ఆయనను నేను మార్చుకోగలను! అనే ఆత్మ స్థైర్యాన్ని వెలిబుచ్చింది. అతను మనసులో ప్రతిష్ఠించుకొన్న అతని ఊహా సుందరిని గురించి విన్నప్పుడామె జెలసి ఫీలవలేదు. ఆ పేరుతోనే నిన్ను పిల్చుకొంటాను సుజా! అని అతను కోరుకున్నప్పుడు ఆమె అభ్యంతరం తెలుపలేదు. "ఉషా!" అంటూ అతను తన్మయత్వంతో తనను పిల్చినపుడు, స్వతహాగా ముఖంలోమారిన రంగుల్నీ, మనసులో రేగిన వ్యతిరేక భావాల్నీ బలవంతాన చిరునవ్వు వెనుక దాచిపెట్టి ఊఁ అంటూ బదులు చెప్పేది. ఆమె ప్రతి మాటలోనూ. ప్రతి కదలికలోనూ ఉషను ఊహించుకొని తన భావాలను వ్యక్తం చేస్తుండేవాడు. ఎంత రాజీపడదామన్నా సుజాత మనసు కూడా ఆడమనసే కదా! భర్త తనలో మరొకరిని ఊహించుకోవడం ఎంతటి ఆడదానికైనా సహించలేని విషయం, చిరునవ్వుతో అతనికి జవాబిచ్చినా ఆమె మనసు చిత్రవధపాలయ్యేది. అతనిని మార్చుకోగలదనే ధైర్యం ఆమెలో క్రమేణా సన్నగిల్లిపోయిన కారణంగా మానసికంగా కృంగిపోసాగింది సుజాత, డాక్టరేట్ కోసం కృషిచేస్తూ లేబరేటరీ నుండి ఏ రాత్రో ఇష్టమొచ్చినప్పుడు వస్తుండేవాడు గోపాల్. సుజాత ఎదురుపడిన క్షణాలలో ఆమెలో ఉషను ఊహించుకొంటూ తనకు తెలీకుండానే ఆమె హృదయంలో మంటను రగుల్కొలిపేవాడు. నోరు విడిచి సుజాత తన బాధను అతనితో ఎలా చెప్పుకోగలదు? ముక్కముక్కలైపోతున్న మనసును స్వాధీనం చేసుకుంటూ, కన్పించని మంటతో రోజు రోజుకూ రగుల్కొని నుసైపోతున్న గుండెలతో జీవితమంటే విరక్తిచెందే పరిస్థితికి వచ్చింది సుజాత. ఉద్యోగరీత్యా అక్కడేవున్న నేను సుజాతకి ధైర్యం చెప్తుండేదాన్ని. మనసులో గూడుకట్టుకున్న బాధనంతటినీ నా దగ్గర వెళ్ళగక్కుకొని గుండెల్ని తేలికబర్చుకో ప్రయత్నించేది. గోపాల్ ప్రేమగానే చూసేవాడు — కాని, ఆమెను కాదు; ఆమెలో అతనికి కనబడే ఉషను! అమృత వర్షం కురిపించేవాడు - ఆమెకోసం కాదు; ఆమెలో అతనూహించుకొన్న ఉషకోసం! ఇలా రోజులూ. నెలలూ గడుస్తూనే ఉన్నాయిగాని అతని ప్రవర్తనలో మార్పు ఏకోశానా కన్పించలేదు. అదే బాధతో, అదే బెంగతో రోజు రోజుకూ నీరసించిపోసాగింది నెలలు నిండిన సుజాత! ఒక నాడు....'' మధ్యలో ఆపుజేసి కళ్ళల్లో నిల్చిన నీటి బిందువుల్ని తుడుచుకొన్నది శారద.

* * *

"సుజా!" అన్నాడు గోపాల్. సుజాత కళ్ళల్లోకి చూస్తూ. ఆ పిలుపు విన్నప్పుడల్లా సుజాత హృదయం పులకరిస్తుంది. ఎప్పుడోగాని తనను తన పేరుపెట్టి పిలవడు గోపాల్. అందుకే ఆయా క్షణాలు హృదయంలో మధురానుభూతుల్ని రేకెత్తిస్తుంటయ్. మనసులో మల్లెల్ని పూయి

స్తుంటయ్!

"ఊఁ?" అంటూ మనసులోని బాధ నంతటినీ మర్చిపోయి అతని వైపు చూసింది సుజాత.

"రెండు మూడ్రోజుల్లో మనకి పాప పుడ్తుందట.... అప్పుడు...."

"పాప కాదు, చక్కటి బాబుపుడ్తాడు. నాకుతెల్సు!" అనిర్వచనీయమైన ఆనందంతో, సంతృప్తితో సుజాత!

"కాదు, పాపే పుడుతుంది, నాకు బాగాతెల్సు!"

"పోనీ, అలాగే!"-అతని ఆనందం అవధి లేని ఆనందం-అందుకే మనసు చివుక్కుమన్నా రాజీపడిపోయింది సుజాత.

"అప్పుడు పేరేం పెట్టుకొందాం!"-అమాయకంగా అతను!

"చెప్పండి, మీ ఇష్టం!"

"నాకే పేరు ఇష్టమో నీకు తెలియదా?" ఏవో లోకాల్లో విహరిస్తున్న అతని ప్రశ్న.

"...." గుండెల్లో మళ్లీ అదే బాధ, అదే మంట! నీరసంగా, నిస్సహాయంగా కళ్ళు మూసుకొన్నది సుజాత.

"చెప్పు సుజా, నాకిష్టమైన పేరు.. మన పాపకి పెట్టుకోబోయే పేరు....చెప్పు సుజా....చెప్పు!....ప్లీజ్....

సహించలేకపోయింది సుజాత. 'గెటౌట్!' అని అరవాలనిపించింది. అయినా పెదాలు కదల్లేకపోయినయ్. కోపాన్నీ, ఆవేశాన్నీ-అదుపులోకి తెచ్చుకొనే ప్రయత్నంలో నరాలు ఉబికిపోయినయ్. ముఖం ఎర్రగా కందగడ్డలాతయారై పోయింది.

"చెప్పు సుజా!...." బలవంతంతో కూడిన భర్త అభ్యర్థన.

"ఉ....ష!" — పేలవంగా నవ్వి, మూగగా ఏడ్చింది సుజాత! ఆనందంతో ఏదో మాట్లాడ్తున్న భర్తవైపు చూడదామె. అతని మాటలను విన్పించుకో లేదు. మనసును ఉగ్గబెట్టుకొని, కళ్ళుతెరిచే సరికి, ఎదురుగా శారద!

"శారదా!" బావురుమన్నది సుజాత. "నాకో చిన్న సాయం చెయ్! నాకు బ్రతకాలని లేదు, నన్ను చంపెయ్. నీ డాక్టరు తెలివితేటల నుపయోగించి ఈనరకంనుండి నాకు మోక్షాన్ని ప్రసాదించు. శారదా.... ప్లీజ్! ఈ బాధ, ఈ చిత్రవధ, ఈ రంపపు కోత ఏఆడదానికీ వద్దు. నాకోరికమన్నించు నా మంచినికోరే స్నేహితురాలిగా, అంతకు మించిన బంధువుగా ఈ ఒక్క సాయం చేసిపెట్టు! శారదా....నీ మేలు జన్మజన్మలకీ మర్చిపోను...." వెక్కి వెక్కి ఏడుస్తున్న సుజాతను ఊరడించే ప్రయత్నంచేసి, విఫలురాలైంది శారద. చెప్పదగినవీ, చెప్పగూడనివీ ఏవిచేవిటో వెర్రిదాన్లా ఏడుస్తూ సుజాత చెప్పేస్తుంటే వింటూ నిస్సహాయంగా కూర్చుండిపోయింది శారద,

* * *

రైలాగిన కుదుపుకి తూలిపడి, సర్దుకు కూర్చున్నది శారద.

"అలా నాలుగురోజులు గడిచినయ్. చిక్కిశల్యమైపోయింది సుజాత. నాల్గో రోజు రాత్రి ప్రసవవేదన పడసాగింది. డాక్టరూ, ఇంజక్షన్లూ, రక్తపుసీసాలూ— అంత హడావుడినీ ప్రక్కకునెట్టి, భర్త కోరుకున్న 'పాప'ను అందించేప్రయత్నం చేసి, సఫలురాలై, అతని కోరికను చెల్లించ గలిగాననే సంతృప్తితో, తను కోరుకున్న మృత్యువును ఆశ్రయించింది సుజాత! భర్తను మార్చుకోగలననే ధీమాతో. ఆ ప్రయత్నమే చేయబోయి, విఫలురాలై, ఆహూతైపోయింది సుజాత! జీవితంలో అన్నీ కోల్పోయిన అతని ఊహలోని ఉషకీ, యదార్థంలోని సుజాతకీ చిహ్నంగా ప్రకృతి ఆ చిన్నారి పాపని అతనికి మిగిల్చింది! ఆ పాపే అతని జీవితం! ఆ ఉషే అతని సర్వస్వమూను! అందుకే అతని చుట్టూ ఎప్పుడూ భయంకరమైన నిశ్శబ్దం రాజ్యం చేస్తుంటుంది!..."

—కళ్ళు గట్టిగా పిండుకొని, పమిట చెంగుతో వత్తుకుంటూ తలెత్తిచూసింది శారద. మూతలుపడ్డ కళ్ళతో, అచేతనావస్థలో, స్థాణువులా కూర్చుండి పోయిన ఉషాదేవి చెక్కిళ్ళమీదనుండి కాల్వలై పారుతున్న అశ్రుధారలను చూస్తూ అయోమయంగా కూర్చుండిపోయింది శారద.

నిర్ణీత స్థలాల్లో ఆగుతూ, కదుల్తూ గమ్యాన్ని చేరుకొనే ప్రయత్నంలో ముందుకు సాగిపోయింది ఎత్తుపల్లాలతో ప్రమేయంలేని రైలు! *

